నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్

నారాయణపేట

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES


# కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే..

- ఓట్లకోసమే మోసపూరిత హామీలు
- తొమ్మిదేండ్లలోనే 60 ఏండ్ల అభివృద్ధి చేశాం
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8



పెద్దఆదిరాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# జనరంజక పాలన

- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఎగిరేది గులాబీ జెండానే
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- బీజేపీకి తెలంగాణలో అడ్రస్ గల్లంతే..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- ప్రచారానికి జననీరాజనం



జిల్లా కేంద్రంలో కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణలో జనరంజక పాలన సాగుతున్నదని.. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడో సారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మంత్రికి మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. క్రిస్టియన్‌పల్లిలోని డబుల్‌బెడ్రూం కాలనీలో ప్రజలంతా మంత్రికి స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. గూడు లేని మాకు ఇండ్లు కట్టించి సీఎం కేసీఆర్ దేవుడిలా మారారని ధన్యవాదాలు తెపారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. – మహబూబ్‌నగర్ టౌన్/ పాలమూరు, అక్టోబర్ 30

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవు
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- మరికల్‌లో ఎన్నికల ప్రచారం

8



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

వివరాలు 4లో..

# కారు.. జోరు

## గులాబీ గూటికి ప్రతిపక్ష నేతల క్యూ

- వరుసగా కారెక్కుతున్న నేతలు
- మొన్న రావుల.. నిన్న నాగం.. చంద్రశేఖర్, ఎర్రశేఖర్
- చల్లారని అసమ్మతి సెగలు
- మహబూబ్‌నగర్‌లో డీసీసీ కార్యాలయంపై దాడి
- ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్
- బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ గూటికి చేరేందుకు వివిధ పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. దీంతో కాంగ్రెస్‌లో హస్త రేఖలు చెదురుతుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది.. టీడీపీ దుకాణం పూర్తిగా మూతబడింది.. వరుసగా కారెక్కుతున్న నేతలతో గులాబీ పార్టీ గుబాళిస్తుండగా.. ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయి. మొన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి.. నిన్న నాగం జనార్దన్‌రెడ్డి, పీ.చంద్రశేఖర్, ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపులో పార్టీని నమ్ముకొని ఉన్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించడంతో అసమ్మతి భగ్గుమన్నది. దీంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ పలువురు బయటకు వచ్చారు. మరికొందరు వారి వారి అనుచరవర్గాలతో సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం పాలమూరు డీసీసీ కార్యాలయంపై దాడి జరిగింది. దేవరకద్ర సీటు ప్రదీప్‌గౌడ్‌కు కేటాయించకపోవడంతో అతడి అనుచరుల్లో ఆక్రోశం కట్టలు తెంచుకున్నది. ఇలా ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్ పెరగగా.. బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణాలు మారుతున్నాయి.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



- చెదురుతున్న 'హస్త'రేఖలు
- కమలంలో మొదలైన కల్లోలం
- మూతబడిన టీడీపీ దుకాణం

8

# మైనార్టీల సంక్షేమానికి కృషి

- అన్నిమతాలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- క్రైస్తవులతో ఆత్మీయ సమ్మేళనం



చిన్నచింతకుంటలో క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

# అభివృద్ధిని ప్రజల్లోకితీసు కెళ్లాలి

8

- కులం, మతం పేరుతో కాంగ్రెస్, బీజేపీ రాజకీయం
- అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం